39

# దేవుని ముందు జాగ్రత్త

## (రోమా 8:28)

నీవెప్పుడైనా ఫిర్యాదు చేయాలన్నట్టు భావించావా? అని ఎక్కువ దుఃఖాన్ని అనుభవించిన భక్తిగల ఒక పరిశుద్ధ స్త్రీని అడిగాను. దానికి ఆమె యిలా బదులిచ్చింది, "నేను చేసినప్పుడు నన్ను నా ఈజీ చెయిర్‌లో[1] కూర్చుండబెట్టి, మౌనంగా ఉండనిమ్మని నేను నా ప్రభువును వేడుకుంటాను." అ ప్రశ్న అడిగిన వ్యక్తి చుట్టూ చూచాడు ఈజీ చెయిర్ ఎక్కడా కనిపించలేదు, గనుక ఆమె మాటలకు అర్థం ఏమని తిరిగి అడిగాడు. "నా ఈజీ చెయిర్ రోమా 8:28: 'దేవుని ప్రేమించువారికి ... మేలుకలుగుటకు సమస్తమును సమకూడి జరుగుతాయ్' " (KJV).[2]

### దేవుని అవసరమైన ముందు జాగ్రత్త

**అది ఏమైయుంది**

ఇది దేవుని ముందు జాగ్రత్తపై పాఠం. "Providence" అనే పదం బైబిల్లో తరచుగా కన్పించదు. (అపొస్తలుల కార్యములు 24:2లో సందర్భ వశమున అది వాడబడింది), అయితే దైవికమైన ముందు జాగ్రత్తయనే భావన గ్రంథమంతటను వ్యాపించియుంది.

"Providence" అనే ఆంగ్ల పదం రెండు లాటిన్ పదాలనుండి వచ్చింది. మొదటి మాట వచ్చింది *pro*. నేడు "pro" అనేది "professional" అనేదానికి హ్రస్వ రూపం. లేక "pro" మరియు "con" అని మనం మాట్లాడుతాం. "Pro" అంటే "for" ("కొరకు") అనే అర్థంలో. "Providence"లోని *pro* అనే పదం యొక్క భావాన్ని వీటిలో ఏదియు వ్యక్తపరచదు. "Pro" కు బదులు "pre" అనే దాన్ని ఆలోచించు: ముందుగా ఉన్నది. రెండవ లాటిన్ పదం *vid*. "*Video*"ను గూర్చి అలోచించు: కన్పించేది. "Providence" అనే దానిలో ఈ రెండు పదాలు కలిసినప్పుడు, మనకు అవసరం కాక ముందే దేవుడు మన అవసరతను చూచుటను సూచిస్తుంది – మరియు ఆ అవసరత కొరకు ఏర్పాటు చేయడం. ("Provide," "provision," "providence" అనే పదాలు సంబంధం కలిగినవైయున్నాయి.)

"సమాయానికి ముందే దేవుడు నా అవసరతలను చూడడానికి ఎలా సాధ్య మౌతుంది?"[3] అని నీవు అడుగవచ్చు. Clay Bryant[4] "మనకంటె వేరైన కాలమండల మందు" దేవుడు నివసిస్తాడు అని అన్నాడు. ఓక్లహోమాలోని జనులు CSTలో – Cen-

tral Standard Timeలో జీవిస్తారు – అయితే దేవుడు “DST”: “Divine Standard Time”లో నివసిస్తారని Clay అభిప్రాయపడ్డాడు. ఆ “కాల మండలమందు” వర్తమానము, భూత, భవిష్యత్ కాలములు అనేవి ఒక్కటిగానే ఉంటాయి. దీన్ని నేను గ్రహించానా? లేదు. కాని విశ్వాసమువలన, మన అవసరతలను గూర్చి దేవుడు ముందుగా ఎదురు చూచి, ఆ అవసరతలు ఉనికిలోనికి రాకముందే వాటి విషయమై ఏర్పాటు చేశాడని నేనెరుగుదును.

దేవుడు తనవారికొరకు ప్రత్యేకమైన విధంగా ఏర్పాటు చేస్తాడని లేఖనాలు సాక్ష్యమిస్తున్నాయి. ఈ సత్యంనుండి నేను రెండు తీర్మానాలకు వచ్చాను. నేడు దేవుడు మన ప్రపంచంలో చురుకుగా ఉన్నాడు అనేది ఒకటి. ఆయన కేవలం లోకాన్ని సృష్టించి వెళ్లిపోలేదు. రెండవది, తన పిల్లలను దీవించునట్టు ఈ జీవిత వ్యవహారాలు దేవుడు క్రమపరచాడు!

## దీనియందు నేనెందుకు నమ్ముతున్నాను

దేవుని ముందు జాగ్రత్తయందు నమ్మికయుంచడానికి నేను అనేక కారణాలను యివ్వగలను. ఉదాహరణకు, దీనియందు నేను ఎందుకు నమ్మికయుంచుతున్నానంటే అది సహేతుకమైనది. మానవ జాతికి నివాసముగా ఉండునట్లు దేవుడు ఈ లోకాన్ని చేశాడు. అటు పిమ్మట ఆయన పురుష, స్త్రీలను చేశాడు, వీరు ఆయన సృష్టికి కిరీటమువంటివారైయున్నారు. మానవాళియొక్క ఆదిపత్యం క్రింద ఆయన జంతు లోకాన్ని, వృక్ష లోకాన్ని, ఖనిజ లోకాన్ని ఉంచాడు. ఈ శ్రమ అంతా తీసికొని, తన సృష్టిని విడిచి దేవుడు ఎందుకు దీన్ని అలక్ష్యం చేస్తాడు? బిడ్డను కని, రాబోయేవాని అవసరతలను ఏ ఆలోచన చేయకుండ విడిచిపెట్టే తండ్రిని గూర్చి నీవు ఏమి తలంచుతావు? తండ్రిగా అతడు విఫలుడని నీవు తలంచుతావు. దేవుడు విఫలుడు కాడు. ఆయన మనలను నిర్మించడం మాత్రమే కాదు, ఆయన మనయెడల శ్రద్ధ కలిగియుంటాడు, మన అవసరతలకు కావలసినవాటిని ప్రసాదిస్తాడు. ఈలాగున దేవుని ముందు జాగ్రత్తయందు నేను నమ్ముతాను ఎందుకంటె అందులో అర్థముంది.

ఏదియెలాగున్నా, నేను కేవలం మానవ లాజిక్ మీదనే ఆధారపడనవసరత లేనందుకు కృతజ్ఞుడనైయున్నాను. లాజిక్ తప్పు కావచ్చు. నా నమ్మికకు ఎక్కువ ప్రాముఖ్యమైన కారణమేమంటే, దేవుడు తనవారికి ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసినట్లు బైబిల్లో అనేక ఉదాహరణలు ప్రదర్శిస్తున్నాయి. J. W. McGarvey యొక్క ప్రసంగాలు పుస్తకంలో[5] “దైవికమైన ముందు జాగ్రత్తను” గూర్చి పాత నిబంధన కథలను ఆధారం చేసికొని రెండు పాఠాలున్నాయి. ఒకటి యోసేపు కథ. బైబిలు వర్ణనను చివరి భాగంలో, తనకు సంభవించినవాటియందు ఎట్టకేలకు యోసేపు దేవుని హస్తాన్ని చూచాడు. అతడు తన అన్నలకు యిలా తెలిపాడు,

> మిమ్మును ఆశ్చర్యముగ రక్షించి దేశములో మిమ్మును శేషముగా నిలుపుటకును ప్రాణముతో కాపాడుటకును దేవుడు మీకు ముందుగా నన్ను పంపించెను. కాబట్టి దేవుడే గాని మీరు నన్నిక్కడికి పంపలేదు. ఆయన నన్ను ఫరోకు తండ్రిగాను

> అతని యింటివారి కందరికి ప్రభువుగాను ఐగుప్తు దేశమంతటిమీద ఏలికగాను నియమించెను (ఆదికాండము 45:6బి–8; నొక్కి చెప్పింది నాది).

రెండవది, ఎస్తేరు రాణి కథ – అందులో ఎస్తేరుకు బంధువుడైన మొర్దెకై ఆమెతో యిలా అన్నాడు: "ఈ సమయమును బట్టియే రాజ్యమునకు వచ్చితివేమో ఆలోచించుకొనుము" (ఎస్తేరు 4:14).

దేవుని ముందు జాగ్రత్తను నేను నమ్మడానికి మరొక కారణం. అన్నిటిలో అతి ప్రధానమైనది, దేవుని దైవప్రేరేపితమైన వాగ్దానాలు. మన పట్ల దేవుని ప్రేమ, అక్కరలను గూర్చి మాట్లాడే అనేక లేఖనాలను మనం చూడవచ్చు.[6] ఉదాహరణకు, యాకోబు 1:17 యిలా అంటుంది, "శ్రేష్ఠమైన ప్రతియీవియు సంపూర్ణమైన ప్రతివరమును, పరసంబంధమైనదై, జ్యోతిర్మయుడగు తండ్రియొద్దనుండి వచ్చును." "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను" (యోహాను 3:16; నొక్కి చెప్పింది నాది) అనే ఎరుకైన ఈ మాటలలో గుప్తమైనవాటిని మనం ఆలోచించవచ్చు. ఏదియెలాగున్నా, అనేకులకు, ఈ అంశంమీద ప్రియమైన లేఖన భాగం రోమా 8:28: "దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడినవారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని ఎరుగుదుము."

## పురికొల్పు వాగ్దానము

"మేలుకొరకు సమస్త విషయములు సమకూడి పనిచేస్తున్నట్టు" అని KJV అంటుండగా, "మేలు కొరకు సమస్త సంగతులు జరిగేలా దేవుడు చేస్తాడని" NASB అంటుంది. "దేవుడు" అనే పదం మూలవాక్యంలో ఉన్నా లేకపోయినా, జీవితంలోని సంభవాలు వాటంతట అవే "మేలుకొరకు కలసిరావు" అని మనలో అనేకులు గుర్తిస్తారు. దేవుని చేయి తేటగా అందులో కన్పిస్తుంది. దేవుడు మనకొరకు ఏమి చేస్తాడో ఎక్కువ పూర్తిగా సద్వినియోగం చేసికొనడానికి పురికొల్పే ఈ మూల వాక్యమువైపు సన్నిహితంగా చూద్దాం.

### ధైర్యముతో కూడిన ప్రతిపాదన

రోమా 8:28 ధైర్యముతో కూడిన ప్రతిపాదనయైయున్నట్టు మనం మొదటిగా చూస్తాం. "ఎరుగుదుము" అని మాటలతో పౌలు ప్రారంభించినట్టు ఆంగ్లంలో ఉంది. లేక "మేము యెరుగుదుము" (2 కొరింథీయులకు 5:1 చూడు). "నేనెరుగుదును" అంటూ (2 తిమోతి 1:12; KJV చూడు). అదేవిధమైన నమ్మికను అతడు రోమా 8:28లో తెలియజేశాడు. Batsell Barrett Baxter యిలా అన్నాడు,

> "ఇది నిజమైయుంటుందా?" అని కొందరు ఈ లేఖన భాగం గూర్చి అడుగుతారు. "అది నిజమైయుంటే బాగుండు" అని యితరులు అంటారు. "అది నిజమని నిరీక్షిస్తున్నానని" యింకను యితరులు అంటారు. "మనము ఎరుగుదుము" అంటూ పౌలు ఈ వచనాన్ని ఆరంభిస్తున్నట్టు గమనించు. అది కేవలము నిరీక్షణయో, లేక

కోరికయో లేక అవకాశమో కాదు, ఎందుకంటె "మనమెరుగుదుము" అని పౌలు అంటున్నాడు.[7]

## అనేక విషయములు కలిసియున్న ప్రతిపాదన

మన మూలవాక్యము అనేక విషయాలు కలిసియున్న ప్రతిపాదనగా కూడ మనం చూస్తాం: "దేవుడు సమస్తమును మేలు కలుగుటకై సమకూర్చి జరిగిస్తాడని యెరుగుదుము." "అన్ని విషయాలంటే" "ప్రతిదీ" అని బైబిలు అర్థం కాదన్నట్టు మనలో ఎక్కువ మందికి తెలుసు (1 కొరింథీయులకు 13:7; 3:21; 2 కొరింథీయులకు 5:18లను చూడు). పాపమునకు మన మూలవాక్యము ప్రోత్సాహించుట లేదని, పాప భూయిష్టత మనకు మేలని యిది బోధించడం లేదని కూడా మనం గ్రహించగలం (1 కొరింథీయులకు 15:34; 1 యోహాను 2:1; ఎఫెసీయులకు 4:26లను చూడు).[8] ఈ లేఖన భాగం చెప్పేదేమంటే, ఈ జీవిత కాలంలో మనకు సంభవించే ప్రతిదీ – మంచిదిగాని, చెడ్డదిగాని – చివరిగా మనకు మేలు కలిగించడానికి దేవునిచేత ఉపయోగించుకొనబడుతుందని. ఆయన మనలను ప్రేమిస్తున్నందున దేవుడు దీనిని మనకొరకు జరిగిస్తాడని సందర్భం నొక్కి చెప్పుతుంది:

> ఇట్లుండగా ఏమందుము? దేవుడు మన పక్షముననుండగా మనకు విరోధియెవడు? తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుకతీయక మన అందరికొరకు ఆయనను అప్పగించినవాడు ఆయనతోపాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు? దేవునిచేత ఏర్పరచబడిన వారిమీద నేరము మోపువాడెవడు? నీతిమంతులుగా తీర్చువాడు దేవుడే. శిక్షవిధించువాడెవడు? చనిపోయిన క్రీస్తుయేసే, అంతేకాదు, మృతులలోనుండి లేచినవాడును దేవుని కుడిపార్శ్వమున ఉన్నవాడును మనకొరకు విజ్ఞాపనముకూడ చేయువాడును ఆయనే. క్రీస్తు ప్రేమనుండి మనలను ఎడబాపు వాడెవడు? శ్రమయైనను బాధయైనను హింసయైనను కరవైనను వస్త్రహీనతయైనను ఉపద్రవమైనను ఖడ్గమైనను మనలను ఎడబాపునా … అయినను మనలను ప్రేమించిన వాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము. మరణమైనను జీవమైనను దేవదూతలైనను ప్రధానులైనను ఉన్నవియైనను రాబోవునవియైనను అధికారులైనను ప్రధానులైనను ఎత్తయినను లోతైనను సృష్టింపబడిన మరి ఏదైనను, మన ప్రభువైన క్రీస్తుయేసునందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాపనేరవని రూఢిగా నమ్ముచున్నాను (రోమా 8:31–39).

## కలిసి పని చేయించు ప్రతిపాదన

మన మూల వాక్యము కలిసి పని చేయించు ప్రతిపాదనయని నేనంటున్నా – అంటే, "కలిసి పని చేసే సంగతులను" గూర్చి నేను మాట్లాడుతున్నా. "సమస్తము మేలు కలుగుటకై దేవుడు సమకూర్చి జరిగిస్తాడని" మనకు తెలుసు. సమస్తము మంచివే కావు, కాని "అవన్నీ మేలు కలుగుటకు పని చేస్తాయి."

ఒక ఆదివారం మధ్యహ్నం, నేను నా భార్య ఆర్కన్‌సాస్‌నుండి ఓక్లహోమాకు ప్రయాణం చేస్తున్నాం. సాయంకాలపు ఆరాధనా సమయానికి Henryetta, ఓక్లహోమాకు

సమీపించాం. గనుక మేము అక్కడ ఆగి అరాధించాం. అనేక సంవత్సరాలకు ముందు నేను ఎరిగిన ఒక యువకుడు Red Coleman ఆ సువార్త మీటింగులో ప్రసంగించు తున్నాడు. ఆ రాత్రి అతడు రోమా 8:28ని ఉపయోగించి బహు మనోహరంగా మూలవాక్యాన్ని ఉదహరించాడు. ఆడిటోరియం ఎదుట కొంతమంది పిల్లలను అతడు అడ్డంగా నిలబెట్టాడు. పిండి ఉన్న ఒక పాత్రను మొదటి బిడ్డ చేతికిచ్చి ఆ పిండిని రుచి చూడమని చెప్పాడు. అతడు రుచి చూచినప్పుడు, రుచిగా లేదన్నట్టు అతడు ముఖం పెట్టాడు. రెండవ బిడ్డకు తక్కువ చేసి పాత్రనిచ్చాడు, ఆ విధానం మరల మరల జరిగింది. ఉప్పుతోను, బేకింగ్‌పౌడర్‌తోను, పాలు, పంచదార మరియు యితర బేకింగ్ వస్తువులతో అలాగే చేశాడు. పాలు, పంచదార పిల్లల అంగీకారం పొందింది. తక్కినవాటి రుచిని వారు అంగీకరించలేదు, అప్పుడు Red ఆ పాత్రలన్నిటిని తీసికొన్నాడు ఒక పెద్ద బేసినిలో వాటిని పోసాడు. అతడు మాట్లాడుతునే వాటిని కలిపాడు – “చెడ్డ” పదార్థాలు – “మంచి” పదార్థాలు – వీటన్నిటిని కలిపి కేక్ చేస్తున్నట్టు ప్రతి ఒక్కడు గ్రహించాడు. అవే పదార్థాలతో చేయబడిన కేకును ప్రసంగ వేదికనుండి తీశాడు – తనకు సహాయపడిన బిడ్డలతో దాన్ని పంచుకున్నాడు. అన్ని పదార్థాలు కలిపినప్పుడు, అది నిజంగా “మంచిగా మారిపోయినట్టు” వారు అంగీకరించారు!

“మేలుకొరకు సమకూడే” అనేక సంగతులు ఉదాహరణలుగా యియ్యవచ్చు. ఎస్తేరు మీద McGarvey ప్రసంగంలో చికాగోలోని గొప్ప సంతలో తాను చూచిన అల్లకపు యంత్రాన్ని అతడు ఉదాహరణగా ఉపయోగించాడు. మానవ హస్తమేదీ కన్పించలేదు. షట్టర్స్ ఎగురుతున్నాయి, దారాలు అల్లుకుంటున్నాయి, యంత్రం శబ్దాలు చేస్తుంది, యంత్రంలోనుండి రమ్యమైన అల్లిక వెలుపలికి వస్తుంది. McGarvey ముగింపు యిలా ఉంది: “ఆ అల్లిక నాడాలు ఆకస్మికంగా వచ్చాయని నన్నెవడు ఒప్పించలేడు, ఎస్తేరు కథ ఆకస్మికంగా ఏర్పడిందని నన్నెవడూ ఒప్పించలేడు లేదా మన జీవితాలు ఆకస్మికంగా పని చేస్తున్నాయని కూడా ఒప్పించలేడు. మనుష్యుల జీవితాల్లో దేవుడు ఏలుబడి చేస్తాడు.”[9]

దేవుడు లోకంలోను, మన జీవితాల్లోను మేలు కలుగుటకు పని చేస్తున్నాడు. మనకు శ్రమలు, కష్టాలు కలుగవచ్చు. కాని ఆయన సహాయముతో, చివరిలో జయము మనదేయని నమ్మిక కలిగియుండవచ్చు. మనం యింతకు ముందుగానే వచనం 37 చదివాం, “ఆయనను మనలను ప్రేమించినవాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము.”

**ఆదరణతో కూడిన ప్రతిపాదన**

మన మూలవాక్యము ఆదరణతో కూడిన ప్రతిపాదనయై కూడా ఉన్నది: “దేవుని ప్రేమించువారికి, మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము.” జీవితం ఏమి తీసికొని వచ్చినా, మనం ఈ సత్యానికి ఆనుకొని యుండవచ్చు: దేవునియందలి మన విశ్వాసాన్ని మనం నిలుపుకున్నట్టయితే, చివరిలో మేలు పలించునట్టు ఆయన చూస్తారు.

దీన్ని నమ్మడం కొందరికి కష్టంగా ఉంటుంది. నీతిమంతుడు – వ్యాధి, పేదరికం,

తన స్నేహితులను కోల్పోడం – లాంటి సమస్యలతో నీతిమంతుడు సతమతమవ్వడాన్ని వారు చూస్తారు. అదే సమయంలో అనీతిమంతుడు వర్ధిల్లడం వారికి కన్పిస్తూంటుంది. “దానికి వ్యతిరేకంగా మా కన్నుల ముందు సాక్ష్యముంటే దేవుని ముందు జాగ్రత్తను ఎలా నమ్మమంటావని?” వారడుగుతారు. ఈ ప్రశ్నకు చాలా జవాబులున్నాయి, అయితే “మేలు” అనే మాటయొక్క నిర్వచనం మీద నేను దృష్టిని నిలుపనాలోచిస్తున్నాను.

లోకమే మన గృహమనే ఆలోచనచేత మనం సులభంగా మోసగించబడవచ్చు, అదే సంభవించినప్పుడు భూసంబంధమైన విషయాలు, ఘనత, ఐశ్వర్యం, ఆనందం, ప్రజాభిమానం, మంచి ఆరోగ్యం సహితం – అనేవే నిజంగా లెక్కలోనికి వస్తాయి. మనం ఆలాటి తీర్మానానికి చేరుకున్నట్టయితే, తప్పుడు కొలకర్రతో మనం కొలత వేస్తున్నట్టే.

Greater Oklahoma Cityలోని గ్రామానికి చెందిన స్థానిక సంఘంలో, సంవత్స రాలకు పూర్వం, నేను ప్రసంగించ నారంభించినప్పుడు, (కొంత ప్రసంగిగానున్న) Earl Matthews అనే సభ్యుడు యిలా ప్రశ్నించాడు, ప్రభువు ప్రజలను భూమిమీద ఎందుకు పెట్టాడు? అని అడిగాడు. అంతకు ముందు నేను ఆ ప్రశ్నను ఆలోచించలేదు. ఈ అంశంమీద Earl అనేక లేఖన భాగాలను పంచుకున్నాడు. అతడు నాకు నేర్పించిన పాఠాన్ని నేను మరచిపోకుండడానికిగాను నా బైబిలులోని పలు లేఖన భాగాలను నేను రాసుకున్నాను.

> నా పూర్ణ హృదయముతో నేను నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించెదను,
> నీ నామమును నిత్యము మహిమపరచెదను (కీర్తన 86:12).

> ఇదంతయు వినిన తరువాత తేలిన ఫలితార్థమిదే: దేవునియందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడలననుసరించి నడుచుకొనవలెను, మానవ కోటికి ఇదియే విధి ... (ప్రసంగి 12:13).

> “మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమ పరచునట్లు, వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి” (మత్తయి 5:16).

> “ప్రభువా, మా దేవా, నీవు సమస్తమును సృష్టించితివి; నీ చిత్తమునుబట్టి అవి యుండెను; దానినిబట్టియే సృజింపబడెను గనుక నీవే మహిమ ఘనత ప్రభావములు పొందనర్హుడవని చెప్పుచు ...” (ప్రకటన 4:11).

మన జీవిత ఉద్దేశం రెండు విధాలు: (1) దేవుని మహిమ పరచడం, (2) నిత్యత్వ మంతటిలో దేవునితో ఉండ సిద్ధపడడం. ఈ గమ్యాలు రెండింటిలోను దేవుని పోలియుండ డానికి ఎక్కువ ప్రయాసపడవలసిన అవసరముంది. అది వాస్తవమై ఉన్నందున, దేవుని నుండి మనలను దూరం చేసేది ఏదైనా అది “చెడుగు” అయ్యుంటుంది దేవునికి సమీపంగా మనలను తెచ్చునది ఏదైనా అది “మంచి” అయ్యుంటుంది.

ఈ భావనను మన కొలకర్రగా ఉంచుకొని, మనకు ఏది సంభవించుతుందో దాని

మీద వేరైన దృక్పథాన్ని ఉంచుకో, ఉదాహరణకు, ఈ లోకముయొక్క పొగడ్తకంటె దూషణయే మనకు శ్రేష్ఠమైనది కావచ్చు. భౌతికమైన దీవెనలు కొంతమంది వ్యక్తులను దేవుని దగ్గరకు చేర్చవు సరిగదా అవి ఆటంకంగా ఉంటాయి. ప్రభువు యిలా హెచ్చరించారు, "–మీరు ఏవిధమైన లోభమునకు ఎడమియ్యక జాగ్రత్తపడుడి; ఒకని కలిమి విస్తరించుట వాని జీవమునకు మూలము కాదు" (లూకా 12:15). "దనవంతుడు పరలోక రాజ్యములో ప్రవేశించుటకంటె సూదిబెజ్జములో ఒంటె దూరుట సులభమని మీతో చెప్పుచున్నానని ప్రభువన్నారు" (మత్తయి 19:24).

జీవితంలోని అనేక భాగాలతో అదే సూత్రం సత్యమైయుంది. ఆరోగ్యము కంటెను రోగమే మనకు శ్రేష్ఠంగా సహాయపడవచ్చు. అంటే, మనం అనారోగ్యాన్ని వెదకాలని గాని లేక మన శరీరాలకు శ్రద్ధ చూపవద్దని గాని నేను నిశ్చయంగా చెప్పడం లేదు. అట్టిది 1 కొరింథీయులకు 3:16, 17 మరియు 6:19, 20ల ఉపదేశానికి వ్యతిరేకమై పోతుంది. అయితే, నేను చెప్పేది ఏమంటే, మన స్వభావము సరియైనదైయుంటే, అనారోగ్యం సహితం మన మేలు కొరకైనదై ఉండవచ్చు. స్త్రీ గాని, పురుషుడు గాని, బాధింపబడే పడకమీద సమయాన్ని గడిపితే, ఆ వ్యక్తి విషయాలను సంపూర్ణంగా వేరైన దృక్పథంలో తరుచుగా చూస్తారు. ఎక్కువ సమయము నేను నా వీపుపై ఎల్లెకలగా [ఎక్కువసేపు] పండుకోవలసిన అవసరత ఏర్పడింది. ఏది ప్రాముఖ్యమో, ఏదికాదో అనే నా దృష్టికి సంబంధించి తప్పకుండ అది నాకు సహాయం చేసింది.

కీర్తన 119లో అస్వస్థతలో రాగల దీవెనను కీర్తన రచయిత ప్రస్తావించాడు: "నీ కట్టడలను నేర్చుకొనునట్లు శ్రమనొందియుండుట నాకు మేలాయెను" (71 వచనం). క్షయవలన సాధారణమైన జీవితం తన యొద్దనుండి లాగివేయబడిన ఒక క్రైస్తవ సహోదరుని Murfreesboro, టెన్నెస్సీ గూర్చి నేను చదివాను, అతడు లేఖనాలను పఠించుతూ, లేఖన భాగాలను కంఠస్థం చేస్తూ కాలం గడిపేవాడు. ఆ సంవత్సరాలు తన జీవితంలో బహు దీవెనకరమైన సహాయంగా అతడు జ్ఞాపకం చేసికొని యిలా అన్నాడు, "నేను అనేక లేఖన భాగాలను కంఠస్థం చేశాను ఈ రోగం లేకుంటే అలా నేర్చుకొనడానికి నేనెన్నడూ సహాయం తీసికొని ఉండేవాడను కాను."[10]

రోగంలోని యితర ప్రయోజనాలను ప్రస్తావించవచ్చు. ఆత్మ సంబంధమైన పరిపక్వంలాటివి పొందడానికి అవకాశముంటుంది. నీవు ఎక్కువగా శ్రమపడక పోయినట్టయితే, నీవు ప్రభువునందు ఎక్కువగా ఎదుగక పోవచ్చునని చెప్పబడింది (మరియు అది తరచుగా నిజమే), పైగా, మనం అనుభవించిన బాధలవంటివాటి గుండా వెళ్లే యితరులను అర్థం చేసికొని ఆదరించడానికి, అస్వస్థత మనలను ఎక్కువ పాత్రులనుగా చేస్తుంది.

మన జీవితంలో విపత్తులు సంభవించినప్పుడు, సంభవించే దానియంతటిలో దేవుని హస్తము చూడడానికి కష్టమైనప్పుడు, "మేలు" యొక్క నిర్వచనాన్ని మనం యివ్వవలసి యుంటుంది. కోరదగినివి, కోరదగనివి – అవి ఏవైనా "సమస్తమైనవాటిని" దేవుడు మన "మేలుకొరకు" సమకూర్చి జరిగించి, మనలను ఆయన తన సమీపానికి తెచ్చుకుంటాడు.

**షరత్తుతో కూడిన ప్రతిపాదన**

మన మూలవాక్యము షరత్తుతో కూడినదని ప్రస్తావించకుండ. ఈ విషయాన్ని నేను ముగించలేదు. రోమా 8:28 యొక్క వాగ్దానము ప్రతి ఒక్కరికి కాదు. "అది కేవలము దేవుని ప్రేమించువారికి, అంటే ఆయన సంకల్పము ప్రకారము పిలువబడినవారికి మాత్రమే."

"దేవుని ప్రేమించువారు" అని నేను చదివినప్పుడు, "గొప్ప ఆజ్ఞను గూర్చి" యేసువారు చేసిన ప్రతిపాదన నాకు గుర్తొసుంది: "-నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణమనస్సుతోను నీ దేవుడైన **ప్రభువు**ను ప్రేమింపవలెననునదియే" (మత్తయి 22:36, 37). యోహాను మాటలు కూడా నాకు జ్ఞాపకం వస్తున్నాయి: "మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట; ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు" (1 యోహాను 5:3; 2 యోహాను 6 చూడు).

"పిలువబడినవారు" అనే పదం సువార్త పిలుపుకు లోబడినవారిని సూచిస్తుంది (2 థెస్సలొనీకయులకు 2:14 చూడు). దైవికమైన ఈ పిలుపుకు విశ్వాసంవలన జనులు ప్రత్యుత్తరమిచ్చినప్పుడు, వారు బాప్తిస్మము పొందుతారు (అపొస్తలుల కార్యములు 2:36-38). అట్టివారు ప్రభువుచే తన శరీరమైన సంఘంలో చేర్చబడతారు (అపొస్తలుల కార్యములు 2:47; KJV; 1 కొరింథీయులకు 12:13 చూడు). దేవునియొక్క "పిలువబడినవారిలో" (*ekklesia*) వీరు భాగమైయుంటారు.

"ఆయన సంకల్పముచొప్పున" అనే మాటలను అలక్ష్యం చేయకు, ఎల్లవేళల, ఎల్లప్పుడు, దేవుని చిత్తం జరిగించుతూ, దేవుని ఉద్దేశాలు నెరవేర్చాలనేది మన మనస్సుల్లోను, హృదయాల్లోను ప్రధానంగా ఉండాలి. దేవుని వాగ్దానాలలోను, దీవెనల లోను పైకి ఎగయడానికి రోమా 8:28లో పౌలు మనకు అనుమతిస్తున్నాడు, కాని కొంత అభ్యాస సంబంధమైన నోట్సుతో అతడు మనలను క్రిందికి దించుతున్నాడు. దేవుని వాగ్దానాలు, దీవెనలు నీవు పొందగోరినట్టయితే, మన జీవితాలు ఆయనకు లోబరుచునంతగా మన మాయనను ప్రేమించాలి. సువార్త పిలుపుకు విశ్వాసంతో బదులివ్వాలి మరియు మన యిష్టాలను ఆయన చిత్తానికి మనం లోబరచాలి.

## ముగింపు

బైబిల్లో నీకు ప్రియమైన లేఖన భాగము రోమా 8:28: "దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము." తమ జీవితాలను ప్రభువునకు లోబరచుకున్నవారికి మాత్రమే ఈ వచనం అర్థసహితంగా ఉంటుంది. రోమా 8:28లోని వాగ్దానము ప్రతి ఒక్కరికి కాదు; అది "దేవుని ప్రేమించువారికి, ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి." దేవుడు అడిగినదాన్ని జరిగించడం ద్వారా నీవు నీ ప్రేమను కనుపరచావా (యోహాను 14:15)? నీ పాపముల విషయమై మారుమనస్సు పొంది, యేసు నామమును ఒప్పుకొని, బాప్తిస్మమందు నీవు ముంచబడ్డావా (యోహాను 3:16; లూకా 13:3; మత్తయి 10:32; మార్కు 16:16)? నీవు వీటిని జరిగించినట్టయితే,

క్రైస్తవుడు జీవించవలసిన తీరులో జీవించావా – లేక మారుమనస్సుతో ప్రార్థనతో నీవు తిరిగి రావలసిన అవసరముందా (అపొస్తలుల కార్యములు 8:22; 1 యోహాను 1:9; యాకోబు 5:16)? ప్రభువు చిత్తానికి నిన్ను నీవు లోబరచుకొన నిష్టపడినట్టయితే, రోమా 8:28లో అద్భుతమైన వాగ్దానం నేడే నీ సొంతమౌతుంది!

---

## సువార్తికులకు, ఉపదేశకులకు నోట్సు

దేవుని ముందు జాగ్రత్త అనే ఈ పాఠంలో నీవు ఒక పాటను ఉపయోగించ కోరవచ్చు.

రోమా 8:28 మీద మరొక మూలవాక్య ప్రసంగ ఉద్దేశం ఉంది: (1) దేవుడు ఉపయోగిస్తున్న ఆయన శక్తి ఉంది ("సమస్తము మేలుకలుగుటకు దేవుడు సమకూర్చి జరిగిస్తాడు"); (2) తాను సహాయంచేసే ప్రజలు దేవునికున్నారు ("దేవుని ప్రేమించి ఆయన సంకల్పం చొప్పున పిలువబడినవారు"); (3) దేవునికి ఉద్దేశముంది ("ఆయన దాన్ని నెరవేర్చుతున్నారు").

---

సూచనలు

[1]పెద్ద, సౌకర్యమైన, మంచి మెత్తగాగల కుర్చీని "ఈజీ చెయిర్" అని అంటారు. [2]Adapted from Frank L. Cox, "My Easy Chair," *20th Century Christian* (May 1958): 17. [3]రోమా 8:29 దేవుని భవిష్యత్ జ్ఞానము యొక్క చర్చ సందర్భంగా చూడు. [4]Clay Bryant is one of the preachers at the Eastside church of Christ in Midwest City, Oklahoma. His special area of ministry is working with teenagers. [5]J. W. McGarvey, *McGarvey's Sermons* (Lexington, Ky.: N.p., 1893; reprint, Delight, Ark.: Gospel Light Publishing Co., 1975), 215-46. నీ శ్రోతలకు బైబిలు ఉదాహరణ పరిచయం లేకపోతే, వాటిని మరల వివరించు. [6]దేవుడు తన వారిని లక్ష్యం చేస్తున్నాడనడానికి ఉదాహరణలు: కీర్తన 3:3–6; 4:8; 5:11, 12; 17:7, 8; 23:1–4; 27:1; 28:7; 34:4, 7, 17, 19; 46:1; యెషయా 40:28–31; 41:10; మత్తయి 10:29–31; 28:20; హెబ్రీయులకు 13:5, 6. నీకు అర్థమైనదానిని ఉపయోగించు. [7]Batsell Barrett Baxter, "Providence of God," transcript of sermon preached at the Hillsboro church of Christ, Nashville, Tennessee, 18 October 1959 (emphasis mine). [8]గత పాపాన్ని సహితం మేలు చేయ దేవుడు వాడుకున్నట్టు లేఖన ఉదాహరణలున్నాయి (లూకా 22:32 చూడు). ఈ చర్చను మరోసారి చేద్దాం. [9]McGarvey మీద ఆధారం చేసికొని, 245–46. [10]Adapted from Batsell Barrett Baxter, *Great Preachers of Today: Sermons of Batsell Barrett Baxter* (Abilene, Tex.: Bibilical Research Press, 1960), 154.